జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

శనివారం, సెప్టెంబరు 28, 2024 3 పేజీలు



## నిరుపేదకు ఎల్.ఓ.సి. అందజేత

**ప్రజాజ్యోతి, బాల్కొండ :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని బాల భీంగల్ గ్రామానికి చెందిన దేవి జ్యోతి అనే నిరుపేద మహిళ అనారోగ్యం కావడంతో వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆర్థిక ఆర్థిక స్తోమత లేకపోవడంతో, భీంగల్ మండల,బడ భీంగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవి జ్యోతి పరిస్థితిని, బాల్కొండ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిది పథకం కింద లక్ష రూపాయల ఎల్.ఓ.సి. భీమ్గల్ మండల, బడా కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎల్ఓసి అందజేశారు. దీంతో లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందజేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, భీంగల్, బడా భీంగల్ కాంగ్రెస్ నాయకులకు బాధిత దేవి జ్యోతి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మేలుకొలుపు యాత్రలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో నివాళి

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

తెలంగాణలో మాదిగల జనాభాకు అనుగుణంగా 12శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి సిఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేసారు. ఏపి సిఎం చంద్రబాబు ఎలా అయితే జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేస్తామన్నారో ఇక్కడ కూడా అలాగే చేయాలని, అప్పుడే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేయాలని లేకుంటే మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాదిగ. జిల్లా నాయకులు విజయ్ మాదిగ. ప్రశాంత్ మాదిగ. అన్న బాహు సాటే సంగం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గాయక్వాడ్. జిల్లా నాయకులు శంకర్ మేనత్కర్ గణేష్ కేశవ్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా .. సీఎంఆర్ షోరూం ప్రారంభం

సందడి చేసిన ప్రముఖ సినీ హీరో రామ్, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్






**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ వస్త్రాలయాన్ని సినీ హీరో రామ్ పోతినేని, హిరోయిన్ పాయల్ రాజ్‌పుత్ శుక్రవారం ప్రారంభించారు. నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్డులోని సర్వాంగా సుందరంగా రూపుదిద్దుకున్న సీఎంఆర్ వస్త్రాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనాపాల్ సూర్యనారాయణ నగర మేయర్ దండు నీతు కిరణ్ హాజరయ్యారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సీఎంఆర్ వస్త్రాలయాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ సినీ హీరో రామ్ పోతినేని, ప్రముఖ సినీతార కుమారి పాయల్ రాజ్‌పుత్ సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో సందడి చేశారు.

## జిల్లా స్థాయి యువజనోత్సవాలు ప్రారంభం




**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవలకు ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. మొదట ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని అలాంటి మహనీయులు అందరికి ఆదర్శం అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా 28వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా మన జిల్లాలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. విద్య అంటే చదువు ఒక్కటే కాదు వ్యక్తిలో ఉండే కళ నైపుణ్యలను కూడా విద్యగా భావించాలన్నారు భారతదేశం అంటేనే వివిధ సంస్కృతి , సంప్రదాయాల కళ నైపుణ్యలకు పెట్టింది పేరు అని తెలంగాణ యాసకు, జానపదానికి ఒక గొప్ప చరిత్ర, ప్రాముఖ్యత ఉందన్నారు.అలాంటి అంతరించి పోతున్న కళలు జానపద గేయం, నృత్యలు, కవిత్వం వంటి కళ, నైపుణ్యలను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న ఈ యువజనోత్సవాలకు తను రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు .ఇలాంటి ఉత్సవాల వల్ల విద్యార్థుల్లో ప్రతిభ, నైపుణ్యలను వెలికితీయడమే కాకుండా వారు మానసిక, శారీరక దృఢత్వానికి కూడా ఎంతో దోహదపడతాయి అన్నారు ప్రతి పోటీలో గెలుపు, ఓటములు సహజం అని గెలుపుకు పొంగిపోకుండా, ఓటమికి క్రుంగి పోకుండా గెలిచినవారు ఉన్నత స్థాయికి వెళ్లేలా, ఓడిన వారు గెలుపు దిశగా ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా యోవజన క్రీడాశాఖ అధికారి మూతన్న, డిస్టిక్ యూత్ ఆఫీసర్ శైలి , క్రీడాకారులు కళాకారులు, విద్యార్థులు,బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు. అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతూ కిరణ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. కేవలం తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. ఆ మహనీయుడి గురించి ఎంత పొగిడినా తక్కువే అవుతుందని, తెలంగాణ సమాజంలో జన్మించిన ఆణిముత్యం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అభివర్ణించారు. ఆయన త్యాగాలు, పోరాట పటిమను నేటి తరానికి తెలియజేసేలా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్, సహాయ అభివృద్ధి అధికారి నర్సయ్య, పద్మశాలి, బీసీ కుల సంఘాల నాయకులు పులగం హనుమాండ్లు, బిజ్జు దత్తాద్రి, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకట నర్సయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మురళి, పద్మశాలి ఆత్మీయ సమితి అధ్యక్షుడు గురుచరణం, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రభాగ, పి.నర్సయ్య, సామాజిక కార్యకర్త బంగారు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎంపిపి మోబిన్ ఖాన్



**బోధన్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారు లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు,మాజీ ఎంపిపి మోబిన్ ఖాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవా లన్నారు. అలాగే ఈ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ప్రభుత్వం చేదోడుగా నిలుస్తుందన్నారు. ప్రతీ క్షణం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని ఈ సందర్భంగా తెలియజేస్తు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి రెంజల్ మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ సర్పంచ్ జావేద్, సాయి రెడ్డి, బాబు, మారుతి, కృష్ణ, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ప్రజాజ్యోతి, ఆర్మూర్**

నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండలో గల పద్మశాలి సంఘ భవనంలో తెలంగాణ ఉద్యమకారులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బాల్కొండ గ్రామ పద్మశాలి కుల పెద్దలు, సంఘ సభ్యులు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలువేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలిగేటి మధుకర్, కుందారపు శ్రీనివాస్, మైసారి గంగాధర్, బుచ్చన్న ,సంతోష్, శశి కుమార్, మేక సతీష్, కిసాన్, సాయి, రాకేష్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.



# కమ్మర్పల్లి ఏ.ఎం.సి. అబ్దుల్ నవీద్‌కు ఘన సత్కారం

**ప్రజా జ్యోతి , బాల్కొండ:**



బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో జమ మసీద్ ప్రార్థన మందిరం పక్కన, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎం.డి.అబ్దుల్ నవీద్ నియామకం కావడంతో శుక్రవారం రోజున మోర్తాడ్ గ్రామ ముస్లిం కుల పెద్దలు, సంఘ సభ్యులు, ముస్లిం యువజన సంఘాల నాయకులు, సభ్యులు, మోర్తాడ్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి, సత్కరించి అభినందనలు ,శుభాకాంక్షలు, తెలియజేశారు. మోర్తాడ్ ముస్లిం కుల పెద్దలు,సంఘ సభ్యులు, మైనార్టీ యువజన సంఘాల సభ్యులు, యువకులు, మోర్తాడ్ గ్రామమైనార్టీ కాంగ్రెస్ నాయకులు ప్రార్ధన అనంతరం సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు, సంఘ సభ్యులు, మాట్లాడుతూ కమ్మర్ పెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకమైన అబ్దుల్ నవీద్ మైనార్టీ వర్గాల అభివృద్ధితోపాటు రాజకీయాల కతీతంగా, పార్టీలకతీతంగా, అన్ని వర్గాల ప్రజల కు సన్నితంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ ,కృషి చేస్తూ ప్రజల ఆధార అభిమానాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ నవీద్ మాట్లాడుతూ, జిల్లా, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ నాయకుల సహాయ సహకారాలతో తన వంతు కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష మేరకు, సీ.ఎం. రేవంత్ రెడ్డి చేపట్టి, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలను, అందిస్తూ తనవంతు కృషి చేస్తానని, ముస్లిం కుల పెద్దలు, సంఘ సభ్యులు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో, సాధ్యమైనంత వరకు కృషి చేస్తానని నూతన కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ నవీద్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లావక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎం.డి. నసీర్, మాజీ ఎం.పీ.పీ. లడ్డు గంగాధర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అంజాద్, కాంగ్రెస్ యూత్ లీడర్ ఎస్.కె. కిజర్, ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్షద్, మోర్తాడ్ ముస్లిం కుల పెద్దలు ఆరిఫ్, వైస్ ఉపాధ్యక్షులు, వహీద్, మైనార్టీ కులాసంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, యువకులు, టపాసులు కాల్చి, ఘనంగా సన్మానించి, సత్కరించి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను కలిసిన సోహెల్

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**



పీసీసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ యువ నాయకులు సోహెల్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్‌కు శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. మహేష్ గౌడ్‌కు పీసీసీ దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ

### ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వరాష్ట్రం కోసం పరితపించి తెలంగాణ వాది మాజీ మంత్రి , దేశ సమర యోధుడు తొలి మలిదశ ఉద్యమ నేత బీసీ ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు వైశాక్షి సంతోష్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్,డిసిసి డెలిగేట్ లవంగ ప్రమోద్, మోప్ర మండల అధ్యక్షుడు శ్రీనివాస్, 50 డివిజన్ ఇంచార్జ్ అవిన్ శోభన్, రూపేష్ రెడ్డి, అదే ప్రవీణ్, దిలీప్,వెంకటేష్, దేవదాస్, శేఖర్, శ్యామ్ తదితరులున్నారు.

## నందిపేట్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం వేడుకలు



**ప్రజా జ్యోతి, నందిపేట్**

పోషణ పక్షంలో భాగంగా నందిపేట్ సెక్టార్ నందిపేట్ అంగన్వాడీ కేంద్రంలో ఈ రోజు పోషక విలువలు గాల ఆహార పదార్థాల గురించి గర్భిణీలకి, బాలింతలకి, పిల్లల తల్లులకి తెలియచేయడం జరిగింది. పిల్లలకి అన్నప్రాసన జరిపించాము. ప్రతీ నెల 3వ శనివారం నాడు వి ఏచ్ఎస్ ఎన్ డి అంగన్వాడీ కేంద్రంలో జరుపుతాము.గర్భిణీ, బాలింతలు, పిల్లలకి రక్తహీనత గురించి,ఎస్ ఏ మ్ (తీవ్రలోపపోషణ )ఉన్నటువంటి పిల్లలకు ఎత్తు, బరువులు తీయడం జరిగింది.ఈ పిల్లలకి బాలామృతం (ప్లస్ )గురించి తెలియజేసి పిల్లలకి పంపిణి చేయడం జరిగింది.ప్రీ స్కూల్ కరీకులం గురించి, ఎల్ కేజీ, యూకేజీ, సెలబస్ గురించి తెలపడం జరిగింది. సూపర్ వైసర్ రేఖ , సి హెచ్ ఓ దేవన్న ,పి ఎచ్ ఓ పద్మావతీ ,అంగన్వాడీ టీచర్స్ మమత, పద్మ ,నార్మద, కవిత,కేశవమ్మ,రసజ్ఞ, సౌమ్య ఏ ఎన్ మ్ , ఆశావర్కర్లు, అంగన్వాడీ ఆయాలు గర్భిణీ, బాలింతలు తల్లులు అందరు పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్‌లో యువకులను కలిసిన ఎంఐఎం నాయకులు

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :**



జిల్లా కేంద్రంలోని సారంగాపూర్‌లో గల సెంట్రల్ జైల్‌లో ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఐఎం నాయకులు శుక్రవారం యువకులను పరమర్శిం చారు. ఇటివల కామారెడ్డి జిల్లా జీవన్ దాన్ పాఠశాలకు చెందిన పిఈటి నాగరాజు ఆరేళ్ల బాలికపై ఆత్యచార యత్నం జరిగిందని ఆరోపిస్తు మైనారిటి చెందిన యువకులు ఆందోళన నిర్వహించిన సందర్భంగా వీరిని జిల్లా కేంద్రంలోని సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌కు తరలించగా కామారెడ్డి, నిజామాబాద్‌కు చెందిన ఎంఐఎం నాయకులు యువకుల కుటుంబ సభ్యులతో వెళ్లి మనోధర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు షకీల్ అహ్మద్ ఫాజిల్, మాజీ డిప్యూటి మేయర్ మీర్ మజాజ్ అలీ, మాజీ వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజుద్దీన్, కార్పొరేటర్ మాజిద్ సిద్ధిఖీ, నగర ప్రధాన కార్యదర్శి ఎండీ షాబాజ్, కార్పొరేటర్లు మహ్మద్ రియాజ్ అహ్మద్, అబ్దుల్ సలీం, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు జఫర్ ఖాన్, జిఎస్ రషీద్, ఖలీల్ అహ్మద్, అర్షద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

నిజామాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, దడువై యూనియన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్‌ని అధ్యక్షులుగా మూడవసారి ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా దాత్రిక ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా రణం రవీందర్ గౌడ్, కోశాధికారిగా ఎస్ ఉమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ మూడోసారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు దడవై కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అన్ని వర్గాలను కలుపుకొని దడువైల అభివృద్ధి కొరకు పాటుపడతానన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్ష అనే యంత్రపై శిక్షణ

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో**



తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల శ్రేయస్సు కోసం తీసుకొచ్చిన రక్షణ కవచం కాటమయ్య రక్ష అనే యంత్రంపై రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ తెలిపారు. కాటమయ్య రక్ష అనే యంత్ర పరికరాన్ని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ గీతా కార్మికులకు శిక్షణ ఇప్పించి వారి వద్ద నుంచి దరఖాస్తు ఫారం తీసుకోవడం జరిగిందన్నారు. నిజామాబాద్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై మల్లేష్, నిజామాబాద్ జిల్లా బీసీ అధికారులు, కొత్తపేట గౌడ సంఘం సభ్యులు, యంత్ర శిక్షకులుగా కరీంనగర్ జిల్లా పెద్దపల్లి ప్రాంత సీనియర్ కాటమయ్య రక్ష శిక్షకులు జస్వంత్ , జాగిరి అంజి గౌడ్,వెంగలీ తిరుపతి గౌడ్,బత్తినీ శ్రీనివాస్ గౌడ్,గదార్ల వెంకట్రాజం గౌడ్ నిజాంబాద్ రూరల్ గౌడ సంఘ యువ నాయకుడు కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో విద్యావేత్తలకు అవకాశం ఇవ్వండి


### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**



రాజకీయాల్లో చదువుకున్న మేధావులకు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. పట్టభద్రుల బలం గళం వినిపించేందుకు కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పరిధిలో జరిగే పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించి సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. సమకాలిన రాజకీయాల్లో విద్యామంతులు ఎన్నికల్లో గెలిపించినప్పుడే ప్రజలకు ఏం అవసరమో అలాంటి అవసరాలను పరిష్కరించి తీర్చిదిద్దగలుగుతారని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలోతనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అర్హులైన పట్ట భద్రులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును పొందాలని ఆయన సూచిం చారు. ఇందుకోసం ఓటు ఎన్ రోల్ మెంట్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల :**

ఏర్గట్ల మండల పరిషద్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యర్యంలోఈ రోజు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జన్మదిన సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు నివాళులు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివచరణ్ మండల పరిషత్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.